www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 84 | గురువారం 2, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




## మేడ్చల్, శామీర్‌పేటలకు
# మెట్రో కూత

2లో

- నగరవాసులకు రేవంత్ తీపి కబురు
- డిపిఆర్ సిద్ధం చేయాలని ఎన్వీఎస్‌రెడ్డికి ఆదేశం



రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు.



## 16 మంది టీచర్లపై వేటు

యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు.

వార్త 2లో

## చరిత్రలో కేసీఆర్
# చెరగని ముద్ర

- ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది
- మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్



చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

వివరాలు 2లో

# షరతులతో రైతులకు మొండి చెయ్యి

## రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు



షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



## సమస్యల పరిష్కారం కోసం వస్తారు

నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే

వార్త 2లో

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. 'హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి' అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.




## రైతులకు కేంద్ర
# ప్రభుత్వం శుభవార్త

- ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు
- కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంపు
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 లకే అందచేత
- రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగింపు
- కేంద్ర కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

వార్త 2లో



## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

వార్త 2లో

## కొంపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

2

పలు రెస్టారెంట్లలో అపరిశుభ్ర వాతావారణం గుర్తింపు




## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా

వార్త 2లో

# 16 మంది టీచర్లపై వేటు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# షరతులతో రైతులకు మొండి చెయ్యి

## రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు

సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సమస్యల పరిష్కారం కోసం వస్తారు

## ఓట్లు మాత్రం వేయడం లేదు

## నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే

ముంబై, అక్షిత ప్రతినిధి :

పజలు సమస్యలు వచ్చినప్పుడు పరిష్కారంకోసం తమ పార్టీ వైపు చూస్తారని, ఎన్నికల్లో ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే అన్నారు. మహారాష్ట్ర ప్రజలకు వరుస ట్వీట్లలో ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. ముంబైలో గత 25 ఏళ్లుగా మార్పులు వచ్చినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగావకాశాలు లేవనే అభద్రతా భావంతో ప్రజలు ఉన్నారని రాజ్ థాక్రే చెప్పారు. యువకులకు చేసేందుకు పని లేదని, ఇదే సమయంలో రాష్ట్రం బయట నుంచి వచ్చిన వారికి ఉద్యోగావకావశాలు లభిస్తున్నాయని అన్నారు. కార్మికుల నుంచి రైతులు, పేదల వరకు చుక్కలనంటుతున్న ధరలతో కుదేలవుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాల్లోనూ, ఇతర సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు మహారాష్ట్ర నవనిర్మాణ సేవ గురొస్తుందని, కానీ ఎన్నికల్లో ఓటింగ్ సమయంలో మాత్రం పార్టీని విస్మరిస్తున్నారని అన్నారు. ÷హాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఇప్పటికీ తాము విశ్లేషించు కుంటున్నామని, త్వరలోనే పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 125 మంది అభ్యర్థులను ఎంఎన్ఎస్ పోటీకి దింపింది. అయితే ఒక్క సీటు కూడా పార్టీ గెలుచుకోలేదు. 1.55 శాతం ఓటింగ్ షేర్ రాబట్టుకుంది. మహిం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్ థాక్రే కుమారుడు అమిత్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ కేవలం మూడో స్థానంలో నిలిచాడు. ఎన్నికల ఫలితాలు నమ్మశక్యంగా లేవని రాజ్ థాక్రే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంఎన్ఎస్ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 13 సీట్లు గెలుచుకుంది. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్కో స్థానం దక్కించుకుంది. ఈసారి ఖాతా కూడా తెరవలేదు.

# జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



## సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు .



షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

# చరిత్రలో కేసీఆర్ చెరగని ముద్ర

## ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది

## మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# మేడ్చల్, శామీర్ పేటలకు మెట్రో కూత

## నగరవాసులకు రేవంత్ తీపి కబురు

## డిపిఆర్ సిద్ధం చేయాలని ఎన్వీఎస్‌రెడ్డికి ఆదేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్– మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్–శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్–2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్ఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ.. సీఎంకు వివరించారు.మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని సీఎం ప్రస్తావించారు. రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలు తీసుకోవాలని మెట్రో ఎండీని సీఎం ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో ఫేజ్–2 'ఏ' భాగం మాదిరిగానే 'బి' భాగాన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

# రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

## ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు

## కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంపు

## డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 లకే అందచేత

## రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగింపు

## కేంద్ర కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025–26 వరకు పొడిగించినట్లు తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020–21 నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021–22 నుంచి 2025–26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

# కొంపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

## పలు రెస్టారెంట్లలో అపరిశుభ్ర వాతావారణం గుర్తింపు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో వివిధ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరుపగా, కొన్ని రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు అధికారులు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఈ రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించిన తర్వాత నిబంధనలను పూర్తిగా అనుసరించడం లేదని అధికారులు తెలిపారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు, కొన్ని రెస్టారెంట్లలో కంట్రోల్డ్ ఫుడ్ పద్ధతులు పాటించడం లేదని తెలిపారు. రేట్లతో సహా, ఈ రెస్టారెంట్లలో నాన్ వెజ్ ఐటమ్స్ లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్లు అధికారుల గుర్తించారు. ఇది ఆహార పదార్థాలకు హానికరం కలిగిస్తాయని, ముఖ్యంగా ఆరోగ్యపరమైన రుగ్మతలు కలుగ చేస్తాయని తెలిపారు. అలాగే కిచెన్ లో బొద్దింకలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కొన్ని ఆహార పదార్థాలు కుళ్లిపోయాయని, రెస్టారెంట్లలో కుళ్లిపోయిన టమాటాలు వాడుతున్నట్టు అధికారుల గుర్తించారు. ఇది భోజనాల పై ప్రభావం చూపుతుందని, ఆరోగ్యానికి ప్రమాదకరమవుతుందని తెలిపారు. కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. తుప్పు పట్టిన ఫ్రిజ్ లో ఫుడ్ ఐటమ్స్ స్టోర్ చేయడం వారి పరిశీలనలో వచ్చాయి. అలాగే అధికారులు, కొన్ని రెస్టారెంట్లలో ఎక్స్పైర్ అయిన ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఇతర ఆహార భద్రత నిబంధనలకు విరుద్ధంగా, కొన్ని రెస్టారెంట్లలో వెజ్, నాన్ వెజ్ వంటకాలను ఒకే ఫ్రిజ్లో నిల్వ చేయడం గుర్తించారు అధికారులు. అలాగే, కొన్ని రెస్టారెంట్లలో బటర్ అప్లై చేయడానికి పెయింటింగ్ బ్రష్ వాడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

## 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం

## క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు చందానగర్ డివిజన్ పరిధిలో గల దీప్తిశ్రీ నగర్ కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,%ఎ% సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ జామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి, శ్రీమతి అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి అనసూయాదేవి, శ్రీమతి కృష్ణ కుమారి, డి.వరలక్ష్మి సి.శారద మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు వాణి సాంబశివరావు, శ్రీమతి కస్తూరి తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ భవన నిర్మాణానికి 5 లక్షల విరాళం అందజేసిన ధాత్రి నాథ్ గౌడ్ దంపతులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**



సంపాదనే ముఖ్యం కాదని సంపాదనలో పేదల చదువులకు సాయం చేయడం గొప్ప విషయమని నమ్మే ధాత్రి నాథ్ గౌడ్ అందుకు గాను సంగారెడ్డి జిల్లా నందిగామ గ్రామం లో గౌడ్ కులస్తుల పిల్లల చదువు కోసం నిర్మిస్తున్న హాస్టల్ భవన నిర్మాణానికి తన తండ్రి నిమ్మల మనోహర్ గౌడ్ జ్ఞాపకార్థం 5 లక్షల విరాళాన్ని శేరిలింగంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మి నారాయణ గౌడ్ కు శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫిజ్ పేట్ కు చెందిన సింధు ధాత్రి నాథ్ గౌడ్ దంపతులు తన తల్లి సుభద్ర దేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ధాత్రి నాథ్ గౌడ్ మాట్లాడుతు పేదల చదువుకోసం నిర్మిస్తున్న హాస్టల్ భవనం లో తన తండ్రి పేరు మీద ఒక గదిని నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మనోహర్ గౌడ్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు, ఇక ముందు ముందు కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు.

# హాంకాంగ్‌లో అంగరంగ వైభవంగా ఎన్.అర్.ఐ ల నూతన సంవత్సర వేడుకలు..







**౹౼ శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

హాంకాంగ్ టూరిజం బోర్డు అధ్వర్యంలో ఎన్ అర్ ఐ లు నూతన సంవత్సర వేడుకలు ఒక ప్రముఖ పర్యాటక స్థలంగా హాంకాంగ్‌ను ప్రతిబింబించిందనీ ఎన్.అర్.ఐ లు తెలిపారు. ఈ వేడుకలు భారతీయ పర్యాటకులను ఆకర్షించి తప్పక సందర్శించవలసిన గమ్య స్థానంగా మెరుగుపరుస్తుంది. హాంకాంగ్ నాగరికత, సంస్కృతి అనుగుణంగా కార్యక్రమములు జరిగినవి. 2025 రాకను జరుపుకోవడమే కాకుండా గత సంవత్సరంకు సంబంధించి రూపొందించిన ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలు, డ్రోన్‌లు ద్వార నాన్-స్టాప్ బాణసంచా ప్రదర్శన, సంగీత బృందం పాటలు మరియు సుదీర్ఘమైన లేజర్ డ్రోన్ షో విశేషంగా చూపరులను ఆకట్టుకుంది.

# దీప్తి శ్రీ నగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు గత ఐదు సంవత్సరాలు గా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. కుటుంబం అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేశి ఉద్యోగ, వ్యాపార, రంగంల నుండి రిటైర్మెంట్ ఐన తరువాత సామాజిక బాధ్యతతో స్నేహహస్తం స్వచ్ఛంద సేవా సంస్థ చదువుకునే పిల్లలకు చేయూత అనే దృక్పథంతో కొల్ల కృష్ణమూర్తి వారి బృందం పేదరికం తో విద్యకు దూరం కాకుండా వారికి సహకారం అందించే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా 2025 నూతన సంవత్సర సంధర్భంగా దీప్తి శ్రీ నగర్ కాలని కి చెందిన పార్కు లో బుధవారం రోజున ఉదయం 11 గంటలకి ఏర్పాటు చేసిన సర్వ సభ్యుల సమావేశం లో వారు మాట్లాడుతూ మన పిల్లలకోసం జీవితమంతా కష్టపడి వారికి విద్యా బుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసాము వారు ఉన్నత ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. కాబట్టి ఇప్పుడు మనం సామాజిక బాధ్యతతో సమాజంలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబం పిల్లలకు విద్యా పరంగా మనం అంతా మనకు తోచిన విధంగా సహాయపడాలి అని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనికి అందరు సభ్యులు తమ హర్షం వ్యక్తం చేశారు. సంపద ఎంత సంపాదించామూ అన్నది కాదు నిరుపేదలకు ఎంత మేర సహకారం అందించాం అని సంతృప్తిని పొందగలిగే లా మన జీవితాలు ఉండాలి అని వక్తలు పేర్కొన్నారు. అసోసియేషన్ వారు తమ సభ్యులు ఐన టి.వి.ఎస్ హన్మంతరావు, సత్తయ్య ల జన్మదినం సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బేతెస్థ చర్చ్ ఖాసీంపేట లో నూతన సంవత్సర ఆరాధన

బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

బుధవారం ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట బేతెస్థ ప్రార్థన మందిరం నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్- కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర ఆరాధనా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్, అరటి పండ్లు పంచిపెట్టినారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజలందరికి, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తూ ఆశీస్సులతో 2025 లో సుఖసంతోషాలతో,ఉండాలని భక్తులను దీవించారు. ఈ కార్యక్రమం లో మీసాల తీతు, శీలం రామన్న ,యడవెల్లి యేసుపాదం,ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్,రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు హక్కులకై ఐక్య పోరు

## సీఐటీయు నేత మల్లేష్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.మల్లేష్ కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మిర్యాలగూడ రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు కృషి చేస్తుందని చెప్పారు ఆపదలో ఉన్న కార్మికులను తోటి కార్మికులు ఆదుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమంరెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, యూనియన్ అధ్యక్షులు కోమళ్ల నరసింహ, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి శ్రీనివాస్, ఎన్ బాబురావు, గోవింద్ గౌడ్, సైదులు, వేణు, నరసింహ, హనుమంతరావు, నగేష్ గౌడ్, రాజు, గోపి, లక్ష్మయ్య పాల్గొన్నారు.



# కాలమాని ఆవిష్కరణ

## పులిమేడు ఆశ్రమంలో భక్తులతో బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల పులిమెదు ఆశ్రమంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక కౌన్సిలర్ శేఖర్రెడ్డి ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం 20వ వార్డు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక 20వ వార్డు ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సిరిసంపదలతో తులతూగాలని తిరుపతిలో పూజలు చేయించి తెచ్చిన లడ్డు ప్రసాదాన్ని వార్డులోని గడపగడపకు అందజేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించామని రెడ్డికాలనిలో ఇంటింటికీ క్యాలండర్, తిరుపతి లడ్డులు పంపిణీ చేస్తామన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లడుతూ 41 రోజులపాటు అయ్యప్ప దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు ఎంతో ఆధ్యాత్మికంగా పూజలు, భజనలు నిర్వహించడం జరుగుతుందని పులిమేడు ఆశ్రమ స్వాములు ప్రతినిత్యము మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని వీరు ఒక పూజా కార్యక్రమాల్ని కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని అయ్యప్ప దీక్షలో యాత్రకు బయలుదేరినప్పుడు వివిధ పుణ్యక్షేత్రాల్లో చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వీరి ప్రత్యేకతని అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ నియోజకవర్గ ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డిసిసి కార్యదర్శి చిలుకూరు బాలు, పులిమేడు ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్రెడ్డి, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్రెడ్డి 27వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్, యాదిరెడ్డి, డప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాసరావు, పాలగడి రంగారావు, దేషిడి కిషోర్రెడ్డి, శ్రీనివాస్, తాళ్ల వెంకటరెడ్డి, యెర్నేని రామారావు. ఆంజనేయులు. శ్యాంసుందర్రెడ్డి, రాజా, శివ, కొండల్, నరేందర్. శివకోటి, శివ. రమేష్ గౌడ్. ఓంకార్రెడ్డి. దినేష్రెడ్డి. రవి పాల్గొన్నారు







# ఎంపీజే క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే ) 2025 క్యాలెండర్ ని ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం కోశాధికారి ఎండి హకీమ్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాజీ సుడా డైరెక్టర్ ఎండి ఖాదర్ బాబా ఎంపీజే సభ్యులు బియాభాని మజీద్ గని జానీ మియా అహ్మద్ హుస్సేన్ మియా అర్షిన్ పాష రఫీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# విట్స్ కంప్యూటర్ నందు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కంప్యూటర్ కోర్స్ ధ్రువపత్రాల పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ ఉపాధ్యక్షులు లింగనబోయిన సతీష్ పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తు తరాలకు కంప్యూటర్ విద్యను అందించడంలో విట్స్ సంస్థ ముందు ఉంటుందని గత నాలుగు సంవత్సరాలుగా 300 మందికి శిక్షణ ఇచ్చామని విద్యార్థులు అందరూ వివిధ సంస్థల్లో ఉద్యోగులుగా పని చేస్తున్నారని తెలియచేశారు. కార్యక్రమంలో వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లేపు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# మిట్టల్ కోసం విశాఖ స్టీల్‌ను బలి చేస్తారా?

## సంపాదకీయం...

టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బ తీయటానికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తెర మీదకి తీసుకొచ్చిందనేది ముఖ్యమంత్రి ఇటీవలి ఢిల్లీ పర్యటన మరింత స్పష్టం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమిని గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని రక్షిస్తామని, వ్యూహాత్మక అమ్మకపు నిర్ణయం ఉపసంహరణ, సెయిల్‌లో విలీనం, సొంత ముడి ఇనుప గనులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు వాగ్దానమిచ్చారు. కూటమి గెలిచి ఆరు నెలలైనా ఏ ఒక్క దానిని కూడా నెరవేర్చకుండా చర్చలు, సంప్రదింపుల పేరుతో కాలయాపన చేయడం వెనుక మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే నిగూఢం బయట పడుతున్నది.





ఇప్పుడు ఈ వాగ్దానాలు నెరవేర్చడం సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి లేదా సొంత ముడి ఇనుప గనులు కేటాయింపుకు, ప్రైవేటీకరణ ఉపసంహరణకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అంగీకరించడంలేదనే సాకులు చెప్తున్నారు. అందుకే రూ.18 వేల కోట్ల ప్యాకేజీ కోసం ప్రయత్నం చేస్తున్నామనే ప్రచారానికి పూనుకున్నారు. ఈ అస్తుబిస్తు ప్యాకేజీ కూడా అతీగతీ లేదు. కర్ణాటకలో భద్రావతి వద్ద వున్న విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు, విస్తరణకు ఇద్దరే ఎంపీలు కలిగిన జె.డి(ఎస్) కేంద్ర బిజెపి పై వత్తిడి చేసి వారం క్రితం ఏకంగా రూ.15 వేల కోట్ల నిధులు మంజూరు చేయించుకోగలిగింది. అంతేగాక ఈ ప్లాంట్‌ని అమ్మేస్తాం లేదా మూసేస్తామని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చేతే దానిని ఉపసంహరింపచేశారు. పెండింగ్‌లో ఉన్న ముడి ఇనుప గనులను కూడా కేటాయించుకోగలిగింది. ఇది కేవలం 262 మంది ఉద్యోగులతో ఉన్న అతి చిన్న ప్రభుత్వ స్టీల్ ప్లాంట్. కానీ టిడిపి, జనసేన పార్టీలకు 21 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వీరి మీదే ఆధారపడి నడుస్తున్నది. ఇంతటి కీలక స్థానంలో ఉండి కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణను ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర కూటమి ప్రభుత్వం నీరుగారుస్తున్నదని అర్థమవుతున్నది. పైపెచ్చు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కేంద్ర బిజెపి వేటాడుతున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదు. విభజన చట్టం ప్రకారం కడపలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ పరిశ్రమ పెట్టాలి. దీనిని గాలికొదిలేసి ఇప్పుడు మిట్టల్ వల్ల రాష్ట్రానికి ఏదో వొరుగుతుందని, 20 వేల ఉద్యోగాలు వస్తాయని భజన చేస్తున్నారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. పూర్తిగా ఆటోమేషన్‌తో నిర్మిస్తారు. పర్యావరణం విధ్వంసమౌతుంది. అతి తక్కువ మందికి మాత్రమే ఉపాధి కలుగుతుంది. వచ్చే ఉద్యోగాలు 80 శాతం అతి తక్కువ వేతనాలతో, ఏ హక్కులు లేని కాంట్రాక్టు ఉద్యోగాలే. అవి కూడా స్థానికులకు ఇస్తారనే గ్యారంటీ లేదు. ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ స్టీల్ ప్లాంట్ తన టర్నోవర్‌లో 9.8 శాతం, సెయిల్ 11 శాతం కార్మికుల వేతనాలపై ఖర్చు చేస్తుంటే ఆర్సెలార్ మిట్టల్ మాత్రం టర్నోవర్‌లో కేవలం 1.02 శాతం మాత్రమే వేతనాలపై ఖర్చు చేస్తున్నారు. దీన్నిబట్టి మిట్టల్ ప్లాంట్‌లో ఎలాంటి ఉద్యోగాలొస్తాయో అర్థం చేసుకోవచ్చు. గత ఆరు నెలల్లో విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో చేయగలిగినవి ఏ ఒక్క సహాయం, సహకారం అందించలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి కొంతకాలం పాటు రాష్ట్ర జిఎస్‌టి మినహాయింపు ఇవ్వమని చంద్రబాబు నాయుడుని స్వయానా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకత్వం కోరినా అంగీకరించలేదు. కనీసం మారటోరియం ప్రకటించమని అభ్యర్థించినా అందుకూ తిరస్కరించారు. విద్యుత్ యూనిట్ రేటు రూ.8 నుండి తగ్గించమని విజ్ఞప్తి చేసినా అంగీకరించలేదు. కనీసం విద్యుత్ బిల్లుల చెల్లింపు గడువు సడలించమని కోరినా నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. విశాఖ స్టీల్ పట్ల టిడిపి, జనసేన కూటమి ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నది. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సాగిలపడి కళ్ళు తిరిగిపోయే రాయితీలు ఇవ్వటానికి సిద్ధమైంది. రాష్ట్ర చరిత్రలో ఏ పరిశ్రమకూ ఇన్ని వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిన దాఖలాలు లేవు. మొదటి దశలో 73 లక్షల టన్నుల సామర్థ్యంతో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ నిర్మాణంతో పాటు దీనికి అనుబంధంగా 5 బెర్త్‌లతో కూడిన పోర్టును కూడా నిర్మించబోతున్నామని మిట్టల్ యాజమాన్యం ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ పరిశ్రమకి విశాఖ స్టీల్ ప్లాంట్‌కి 35 కిలోమీటర్ల దూరంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట సముద్ర తీరం పక్కనే వేల కోట్ల విలువ గలిగిన 2700 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఇస్తున్న భూమిని బ్యాంకుల్లో తనఖా పెట్టి వేల కోట్ల రుణాలు తీసుకోవటానికి అనుమతి ఇస్తున్నది. భూ బదలాయింపుకి మిట్టల్ యాజమాన్యం చెల్లించాల్సిన కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీకి కూడా మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమ నిర్మాణ దశలోనూ, ప్రారంభమైన తరువాత 15 ఏళ్ల పాటు స్టీల్ ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్‌టి చెల్లించకుండా మినహాయింపు ఇచ్చారు. దీనివల్ల రాష్ట్రం ఏడాదికి సుమారు రూ.2500 కోట్లు పన్ను ఆదాయం కోల్పోతుంది. పోర్టు ఎగుమతులు, దిగుమతుల మీద రావాల్సిన పన్నులకు కూడా మినహాయింపు ఇచ్చారు. యూనిట్‌ను రూపాయి చొప్పున 15 ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. వాస్తవంగా యూనిట్‌కి రూ.8 చెల్లించాలి. దీనివల్ల ఏడాదికి సుమారు రూ.1800 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఈ భారాన్ని ప్రజల మీద మోపనున్నారు. స్టీల్ ఉత్పత్తికి అవసరమైన నీటిని అతి తక్కువ ధరకు 15 ఏళ్ళు సరఫరా చేయనున్నారు. ఈ నీటిని కూడ ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సరఫరా అవుతున్న ఏలేరు కాలువ నుండి వస్తున్న నీటిని మిట్టల్ పరిశ్రమకి మళ్లించనున్నారు. వీటితో పాటు మిట్టల్ ప్లాంట్‌కి అవసరమైన ప్రధాన జాతీయ రహదారికి, రైల్వే లైన్‌కి అవసరమైన రహదార్లు, రైల్వే లైన్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన భూ సేకరణకు అయ్యే చెల్లింపులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం కింద మిట్టల్ స్టీల్ కంపెనీల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి నెలకు రూ.6500 చొప్పున ఐదేళ్ళ పాటు చెల్లించటానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇవిగాక పెట్టుబడి రాయితీ కింద వివిధ రూపాల్లో వేల కోట్లు మిట్టల్‌కు సమర్పించబోతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కి దగ్గరలోనే మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌ను ఎందుకు నిర్మించాలని భావిస్తున్నారు? కేవలం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బ తీసి దక్షిణ భారతదేశంలో స్టీల్ మార్కెట్ మొత్తాన్ని తన వశం చేసుకోవడం కోసమే. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాతో పాటు మొత్తం 8 చోట్ల అత్యంత నాణ్యమైన ముడి ఇనుప గనులను కేంద్ర ప్రభుత్వం మిట్టల్ సంస్థకు కేటాయించింది. ఇప్పుడు ఈ ఖనిజాన్ని బైలదిల్లా నుండి విశాఖకు ఉన్న కె.కె లైన్ ద్వారా నిరాటంకంగా సరఫరా చేసుకోవడానికి అనువైన ప్రాంతం.

# వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సేవలందిస్తాం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని వాసవి క్లబ్ 104 ఏ నూతన గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నూతన గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వివిధ వాసవి క్లబ్ సంఘాల నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతనంగా ఏర్పడిన వివిధ క్లబ్బులు సామాజిక సేవలు అందించి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ను సమాజ సేవలో ముందు వరసలో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సెక్రటరీగా బిక్కు మల్ల కృష్ణ, కోశాధికారిగా వెంపటి శబరినాథ్ తో పాటు వివిధ సంఘాల కార్యదర్శులు, కోశాధికారులు ,నూతన సభ్యులు



ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి 104 ఏ మాజీ గవర్నర్ రాచర్ల కమలాకర్ ఐఈసీలు సింగరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, బండారు సత్యనారాయణ, గుండా శ్రీదేవి రుద్రంగి రవి, కోటగిరి రామకృష్ణ మాజీ సెక్రటరీలు పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, వాసవి క్లబ్ ఆర్సీలు జెర్సీలు, ఐపిసిలు, డిఐలు, డిపిఓ లు 2025 కు ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు, వనితలు పాల్గొన్నారు.

# భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా



కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

# రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

## దాదాపు 619 కేసులు నమోదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుదవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా.. అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడింగ్ నమోదు అయ్యింది. 550 ఆల్కహాల్ రీడింగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## గ్లెన్ మాక్స్‌వెల్ బౌండరీలో అద్భుతమైన క్యాచ్

అక్షిత ప్రతినిధి :

బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్, మెల్‌బోర్న్ స్టార్స్ మధ్య జరిగిన మ్యాచ్ ప్రేక్షకులని ఊహించని రీతిలో ఉర్రూతలూగించింది. ముఖ్యంగా, గ్లెన్ మాక్స్‌వెల్ తన అద్భుతమైన బౌండరీ క్యాచ్‌తో ఈ మ్యాచ్‌కు కొత్త రక్తసంచారం ఇచ్చాడు. 17వ ఓవర్‌లో విల్ ప్రెస్‌విడ్జ్ దూకుడుగా కొట్టిన షాట్ బౌండరీగా కనిపించగా, మాక్స్‌వెల్ తన కుడివైపుకు పరిగెత్తి, గాలిలోకి దూకి ఒంటిచేత్తో క్యాచ్‌ను నమ్మశక్యంగా పట్టుకున్నాడు. గాలిలో ఉండగానే బంతిని గ్రౌండ్ లోకి విసరడం, మళ్లీ బౌండరీలోకి అడుగుపెట్టి క్యాచ్‌ను పూర్తి చేయడం మాక్స్‌వెల్ అథ్లెటిసిజానికి చక్కని ఉదాహరణగా నిలిచింది. టీవీ అంపైర్ సమీక్ష అనంతరం ఈ ప్రయత్నాన్ని క్లీన్ అవుట్‌గా నిర్ధారించాడు. ఈ క్యాచ్ ఇప్పటికే బిగ్ బాష్ లీగ్ చరిత్రలో గొప్ప క్షణంగా పేరు పొందింది. మ్యాచ్‌లో స్టార్స్ బౌలింగ్ ప్రదర్శనతో ప్రారంభంలో ఆధిక్యం సాధించినప్పటికీ, మాక్స్ బ్రయంట్ 77 పరుగులతో బ్రిస్బేన్ హీట్‌ను పోటీ స్థాయికి తీసుకువెళ్లాడు. అయితే, మాక్స్‌వెల్ అందించిన ఈ అద్భుత క్షణం మ్యాచ్‌లో ప్రత్యేక హైలైట్‌గా నిలిచింది. ఆటగాళ్లకు అతని ఫీల్డింగ్ తో ప్రశంసలు అందిస్తోంది.



# కెప్టెన్సీ రేసులో ముందున్న బుమ్రా

### రోహిత్ శర్మ జట్టుకు గుడ్ బై చెప్పే అవకాశాలు

### భారత్ కు కొత్త కెప్టెన్ వేటలో బీసీసిఐ



అక్షిత ప్రతినిధి :

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఓవైపు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఓ టెస్టు గెలిచి రెండు టెస్టులు ఓడిపోయింది. ఇప్పుడు తప్పక గెలవాల్సిన సిడ్నీ టెస్టులో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తోంది. అయితే అన్నింటి కంటే పెద్ద సమస్యగా మారిన టెస్టు జట్టు కెప్టెన్సీ విషయంలో బీసీసీఐ సైతం మల్లగుల్లాలు పడుతోంది. టీమిండియాలో ఉన్న పరిమిత ఆప్షన్లే అందుకు కారణంగా కనిపిస్తున్నాయి. దీంతో రోహిత్ శర్మ సిడ్నీ టెస్టు తర్వాత తప్పుకుంటే కొత్త కెప్టెన్ ఎవరన్న చర్చ జరుగుతోంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్ లో ప్రస్తుతం కంగారూలు 2-1 ఆధిక్యంలో ఉన్నారు. సిడ్నీలో ఎల్లుండి ప్రారంభమయ్యే చివరి టెస్టులో భారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. ఈ మ్యాచ్ లో గెలిస్తే సిరీస్ సమం చేసే అవకాశాలు, అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ రేసులో నిలిచే అవకాశాలు ఉంటాయి. అయితే ప్రస్తుతం టీమిండియా ఫామ్, కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత ప్రదర్శన, ఇతర ఆటగాళ్ల ఫామ్ ఇలా ఎటు చూసినా ఆందోళనకర పరిస్థితులే నెలకొన్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మ తప్పుకుంటే పరిస్థితి మరింత దారుణంగా మారనుంది. సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మతో పాటు కోహ్లీ కూడా జట్టుకు గుడ్ బై చెప్పే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ చివరి నిమిషంలో నిర్ణయం మార్చుకుంటే తప్ప భారత్ కు కొత్త కెప్టెన్ ను వెతుక్కోక తప్పని పరిస్థితి. దీంతో పెర్త్ టెస్టులో కెప్టెన్సీ తీసుకుని భారత్ ను గెలిపించిన పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఇప్పుడు టెస్టు జట్టు కెప్టెన్సీ ఆశాకిరణంలా కనిపిస్తున్నాడు. ప్రస్తుతం జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉన్న బుమ్రా కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. అయితే బుమ్రా తరచూ గాయాల పాలవుతుండటం, జట్టుకు అందుబాటులో ఉండకపోవడంతో అతన్ని నమ్మి టెస్టు కెప్టెన్సీ అప్పజెప్పే పరిస్థితీ లేదు. దీంతో బీసీసీఐ ఆలోచనలో పడింది. ఇందుకు బీసీసీఐ వద్ద ఉన్న మరో పరిష్కారం కెప్టెన్సీ విభజన. రోహిత్ తరహాలో బుమ్రా టెస్టు, టీ20 ఫార్మాట్లలో జట్టును నడిపించే పరిస్థితి లేదు. దీంతో టెస్టు జట్టుకు ప్రస్తుతానికి బుమ్రాను కెప్టెన్ గా ప్రకటించి వన్డేలకు కొత్త కెప్టెన్ ను వెతుక్కోవడమే మేలనిపిస్తోంది. రోహిత్ ఇంకా వన్డేల్లో రిటైర్మెంట్ తీసుకోలేదు. కాబట్టి ఎలాగో ఛాంపియన్స్ ట్రోఫీ వరకూ అందుబాటులో ఉంటాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లలో ఒకరికి వన్డే కెప్టెన్సీ ఇచ్చే అవకాశాలున్నాయి. టీ20ల్లో ఎలాగో సూర్యకుమార్ యాదవ్ ఇప్పటికే మంచి కెప్టెన్ గా రాణిస్తున్నాడు. కాబట్టి ఇదే బీసీసీఐకి బెటర్ ఆప్షన్ లా ఉంది.

## మీరు ఇప్పటికైనా మేల్కొన్నారా..!?

### టీమిండియా ఆటగాళ్లపై నోరుపారేసుకున్న గంభీర్

అక్షిత ప్రతినిధి :

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో టీమిండియా వెనుకబడింది. విజయంతో సిరీస్‌ను ప్రారంభించిన భారత జట్టు గత 3 మ్యాచ్‌ల్లో 2 ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో కూడా టీమిండియా చాలా చెత్త ప్రదర్శన చేసింది. యంగ్ ప్లేయర్లు జైస్వాల్, నితీశ్ కూమార్ రెడ్డి, పేసర్ బుమ్రాలు తప్ప మిగితా ఎవరు పెద్దగా పదర్శన కనబరచలేదు. ఇది ఇలా ఉంటే ఈ ఏడాది తొలిరోజే ఓ షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్ విషయం లీక్ అయింది. మీడియా కథనాల ప్రకారం, టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతవరణం అంతా బాగా ఏమి లేదని తెలుస్తుంది. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి తర్వాత టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో పెద్ద దుమారమే రేగింది. దీంతో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. భారత బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరుపై గౌతమ్ గంభీర్ ఏమాత్రం సంతోషంగా లేడని, మెల్‌బోర్న్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత రోహిత్ శర్మ-విరాట్ కోహ్లి సహా మొత్తం భారత జట్టుపై గంభీర్ డ్రెస్సింగ్ రూమ్‌లోనే విరుచుకుపడ్డినట్లు తెలుస్తుంది. గంభీర్ ఆటగాళ్లను ఉద్దేశించి మీరు ఇప్పటికైనా మేల్కొన్నారా అని తిట్టినట్లు తెలుస్తుంది. అంతే కాకుండా భవిష్యత్తులో తన వ్యూహాన్ని పాటించని వారిని కూడా జట్టు నుంచి తప్పించే అవకాశం ఉందని గంభీర్ ఆటగాళ్లను హెచ్చరించాడు. జూలై 9న కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గంభీర్ ఇప్పటివరకు ఆటగాళ్లకు స్వేచ్ఛనిచ్చాడు. అయితే, ఇటీవల పేలవమైన ఆటతీరుతో విసిగిపోయిన అతను ఇప్పుడు ఆటగాళ్లపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. డ్రెస్సింగ్ రూమ్‌లో ఫైట్‌తో పాటు.. టీమిండియా ఎంపిక విషయంలో కూడా ఓ పెద్ద విషయం రివీల్ అయింది. ఈ %దీ+u% టెస్టు సిరీస్ గంభీర్‌కి ఇదే తొలి పర్యటన.. ఈ టూర్‌లో అనుభవం ఉన్న బ్యాట్స్‌మెన్ ఛటేశ్వర్ పుజారాను జట్టులోకి తీసుకోవాలని గంభీర్ భావించాడు. కానీ అతని మాటలను భారత సెలక్టర్లు అంగీకరించలేదు. ఆస్ట్రేలియాలో ఛెతేశ్వర్ పుజారా గణాంకాలు బాగా ఆకట్టుకున్నాయి, క్రీజులో ఎక్కువ సమయం ఎలా గడపాలో అతనికి తెలుసు అని గంభీర్ సెలక్టర్లుతో చెప్పినట్లు సమాచారం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో రోహిత్ శర్మ జట్టులో లేరు. దీంతో జస్ప్రీత్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహించాడు.

# తులం బంగారం 90 వేలు!

### ఈ ఏడాది చేరుకోవచ్చన్న అంచనాలు కిలో వెండి రూ.1.25 లక్షలను తాకే అవకాశం

### అంతర్జాతీయ ఉద్రిక్తతలు పెరిగితే ధరల పరుగే

### దేశ, విదేశీ మార్కెట్లపై నిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బంగారం ధరలు కొత్త ఏడాదిలోనూ రికార్డుల మోత మోగించడం ఖాయమన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశీయ మార్కెట్‌లో తులం 24 క్యారెట్ పసిడి రేటు 2025లో రూ.85,000 స్థాయికి వెళ్తుందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. అయితే అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు కొనసాగితే ఏకంగా రూ.90,000 మార్కును తాకవచ్చనీ చెప్తుండటం గమనార్హం.

నిజానికి 2024లోనూ గోల్డ్ రేట్లు బాగానే పరుగులు పెట్టాయి. అక్టోబర్ 30న ఆల్‌టైమ్ హైని చేరుతూ 24 క్యారెట్ 10 గ్రాముల పుత్తడి విలువ రూ.82,400 పలికింది.అయితే ఆ తర్వాత క్రమేణా రేట్లు పడిపోయాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో తులం రూ.79,350గా ఉన్నది. ఇక మల్టీ కమోడిటీ ఎక్సేంజ్ (ఎంసీఎక్స్)పై ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో రూ.76,600గా నమోదైంది. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరం స్పాట్ మార్కెట్‌లో ధరలు తిరిగి విజృంభించే అవకాశాలే ఉన్నట్టు ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అయితే ప్రథమార్థం (జనవరి-జూన్)లో మార్కెట్ ఒడిదొడుకులకు గురైనా.. ద్వితీయార్థం (జూలై-డిసెంబర్)లో మాత్రం ఎంసీఎక్స్‌లో రూ.73,000-73,500 శ్రేణిలో ట్రేడ్ కావచ్చని, అంతర్జాతీయంగా ఔన్స్ 2,455 డాలర్లు పలుకవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### గ్లోబల్ మార్కెట్‌లో..

అంతర్జాతీయ మార్కెట్‌లో పుత్తడి ధరలు పెరగడం కూడా భారతీయ మార్కెట్‌లో రేట్లను పరుగులు పెట్టిస్తున్నాయి. 2024లో కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ ధర 2,062 డాలర్లుగా మొదలైంది. అక్టోబర్‌లో అది గరిష్ఠంగా 2,801.8 డాలర్లకు చేరింది. దీంతో ఇన్వెస్టర్లకు 28 శాతం వరకు రిటర్న్స్ వచ్చినైట్టెంది. ఈ క్రమంలో 2025లోనూ గోల్డ్‌పై మదుపు చేసేవారికి భారీ లాభాలే వస్తాయని ట్రేడింగ్ విశ్లేషకులు చెప్తున్నారు. ఔన్స్ 3,200 డాలర్లకు వెళ్లవచ్చని అంటుండటం విశేషం. దీంతో ఎంసీఎక్స్‌లో 10 గ్రాములు రూ.87,000లుగా ఉంటుందన్న అంచనాలున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పరస్పర దాడులతో వేడెక్కిన పశ్చిమాసియా పరిస్థితులు, ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు పసిడి కొనుగోళ్లకు పెద్దపీట వేయడం, వడ్డీరేట్లను తగ్గించడం వంటివి బంగారానికి మరింత డిమాండ్ తెచ్చిపెట్టే వీలుందని వారు అభిప్రాయపడుతున్నారు. గడిచిన రెండు సంవత్సరాల్లో ఏటా 1,000 టన్నులకుపైగా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొన్నాయని గుర్తుచేస్తున్నారు.

### వెండి మార్కెట్‌లోనూ వెలుగులే

బంగారంతోపాటు వెండి ధరలూ కొత్త ఏడాది ఆకాశమే హద్దుగా పరుగులు పెట్టవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇందులోభాగంగానే దేశీయ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1.10 లక్షలకు వెళ్లవచ్చని, అంతర్జాతీయంగా ఉద్రిక్తకర వాతావరణం కొనసాగితే ఏకంగా రూ.1.25 లక్షలు సైతం పలుకవచ్చని పేర్కొంటున్నారు. 2024లో రూ.1,02,000 ల ధరతో దేశీయంగా సిల్వర్ ఆల్‌టైమ్ హై రికార్డును నెలకొల్పిన విషయం తెలిసిందే. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తే, కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలహీనపడితే, గోల్డ్-సిల్వర్ మార్కెట్‌కు భారీ ఉత్సాహమేనని వివరిస్తున్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## 77 లక్షల కోట్లు పెరిగిన సంపద

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

మదుపరుల పంట పండింది. 2024లో దేశీయ ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన వారి సంపద రూ.77.66 లక్షల కోట్ల మేర పెరిగింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశీయంగా అన్ని అనుకూల పవనాలు వీయడంతో మదుపరులు భారీ లాభాలను ఆర్జించారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతోపాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ జెండా ఎగురవేయడంతో సూచీలు కదంతొక్కాయి. దీంతో ఈ ఏడాది బీఎస్‌ఈ సెన్సెక్స్ ఎనిమిది శాతం మేర లాభపడింది. బుల్స్, బేర్స్ మధ్య జరిగిన యుద్ధంలో బుల్స్ విజయకేతనం ఎగురవేసింది. గడిచిన 12 నెలల్లో నాలుగు నెలలు స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోగా మిగతా ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయికి ఎగబాకాయి.2024లో సెన్సెక్స్ 5,898.75 పాయింట్లు లేదా 8.16 శాతం, నిఫ్టీ 1,913.4 పాయింట్లు లేదా 8.80 శాతం చొప్పున పెరిగాయి. దీంతో బీఎస్‌ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.77,66,260.19 కోట్లు పెరిగి రూ.4,41,95,106.44 కోట్లు(5.16 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. ఈ ఏడాది ఏప్రిల్ 8న తొలిసారిగా బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్లు దాటింది. క్రితం ఏడాది జూలైలో రూ.300 లక్షల కోట్లు అధిగమించింది.



# పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 2025 క్యాలెండర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో విషాదం

## వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళు న్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## మృతి చెందిన భార్యాభర్తలు




జగిత్యాల, అక్షిత ప్రతినిధి :

ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.



# ఆదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

## తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

చెన్నై, అక్షిత ప్రతినిధి :

అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ÷నాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ ( టిఎఎన్‌జిఇడిసిఒ) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి. 2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకీతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక్క ÷నాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక ÷నాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని కూడా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ప్రతివాదుల జాబితాలో చేర్చారు.

# తిరుమలల పెరిగిన రద్దీ

## న్యూ ఇయర్ కారణంగా భక్తుల రాక

తిరుమల, అక్షిత ప్రతినిధి :

తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్తున్నారు. వెంకన్న స్వామిని దర్శించుకునేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 8 కంపార్టుమెంట్ లో భక్తులు వేచి ఉన్నారు. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 8 గంటల సమయం పడుతుంది. టైమ్ స్లాట్ దర్శనానికి 4 గంటల సమయం పడుతుంది. కాగా, మంగళవారం శ్రీవారిని 62,495 మంది భక్తులు దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. 19,298 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. టిటిడి హుండీ ఆదాయం రూ.3.8 కోట్లుగా ఉందని అధికారులు వెల్లడించారు.

# ఎయిరిండియా విమానాల్లో వైఫై సౌకర్యం

## అందుబాటులోకి తెచ్చిన టాటా గ్రూపు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

:టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా వైఫై ఇంటర్నెట్ సర్వీసులకు శ్రీకారం చుట్టింది. దేశీయ, విదేశీ విమాన సర్వీసుల్లో ఈ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఎయిర్‌బస్ ఏ350, బోయింగ్ 787-9తో పాటు ఎంపిక చేసిన ఏ321 నియో విమానాల్లో ఈ సేవలు లభిస్తాయి. దేశీయంగా ఈ తరహా సేవలందిస్తున్న తొలి విమాన సంస్థ తమదేనని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ మార్గాల్లో నడుస్తున్న ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ బి787-9 ఎయిర్ క్రాఫ్ట్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎయిరిండియా వైఫై సేవలను అందిస్తోంది. దీనికి కొనసాగింపుగా దేశీయంగానూ ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ల్యాప్‌టాప్, టా÷-లబెట్లు, ఐఓఎస్, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వంటి డివైజుల్లో ఈ వై÷ సేవలను ఆనందించొచ్చు. విమానం 10 వేల అడుగుల ఎత్తుకు చేరాక ఈ సేవలు లభిస్తాయి. ఒకేసారి పలు డివైజులను వై÷కి కనెక్ట్ చేయొచ్చు. తొలుత కాంప్లిమెంటరీగా ఈ సేవలు లభిస్తాయని, త్వరలో మరిన్ని విమానాల్లోనూ ఈ సేవలను ప్రారంభించనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

# సిద్ధి వినాయక ఆలయంలో హరీశ్‌రావు పూజలు

సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో స్వయంభూ సిద్ధివినాయక ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రేజింత్‌లో స్వయంభూ సిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ పాలక మండలి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..స్వయంభూ సిద్ధి వినాయక జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సిద్ధి వినాయకుడు దినదినము ఆకారం పెంచుకుంటూ ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుస్తూ వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర, ఆస్ట్రేలియా నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు గొప్పగా జరగడం సంతోషకరమైన విషయం. స్వామివారి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోన్నిచ్చిందన్నారు. ఇలాంటి విశిష్టత ఉన్న సిద్ధి వినాయకుడిని మరెక్కడా మనం చూసి ఉండమన్నారు. నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు, తదితరులు ఉన్నారు.

# మోహన్ భగవత్‌కు కేజ్రీవాల్ లేఖ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. కొత్త ఏడాది ఆరంభమైన బుధవారం, బీజేపీ రాజకీయాలకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించారు. బీజేపీ తప్పులకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? అని కేజ్రీవాల్ నిలదీశారు. 'బీజేపీ నేతలు బహిరంగంగా డబ్బులు పంచుతున్నారు. ఓట్లు కొనేందుకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? దళిత, పూర్వాంచల్ ప్రజల ఓటర్లను పెద్ద ఎత్తున ఓటరు జాబితాల నుంచి తొలగిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా? ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తోందా?' అని కేజ్రీవాల్ ఆ లేఖలో ప్రశ్నించారు. కాగా, కేజ్రీవాల్ లేఖపై బీజేపీ ఘాటుగా స్పందించింది. 'అబద్ధాలు, మోసం అనే మీ తప్పుడు అలవాట్లను వదిలిపెట్టి మీలో అర్థవంతమైన మార్పు తీసుకువస్తారని ఆశిస్తున్నాం' అని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఈ మేరకు అరవింద్ కేజ్రీవాల్‌కు తాను లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు.



# మాదాపూర్‌లో ఐటి కంపెనీలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ఓ వాణిజ్య సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భవనం ఐదో అంతస్తులోని నిపున్ ఐటీ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని రెండు ÷రిరజన్లతో మంటలు ఆర్పివేశారు. అగ్ని ప్రమాదంలో కార్యాలయంలోని సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిబూడిదయ్యాయి. వాణిజ్య సముదాయంలో మంటలు చెలరేగడంతో మిగిలిన కార్యాలయాల్లోని సిబ్బంది ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

# బస్సును ఢీకొట్టిన లారీ.. ప్రయాణికులకు గాయాలు

సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జహీరాబాద్‌లో ఓ ఆర్టీసీ బస్సు అల్గోల్ చౌరస్తా దాటుతుండగా వెనకనుంచి వచ్చిన ఓ లారీ బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రయాణికులు గాయపడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జనసేన కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

## కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

విజయనగరం, అక్షిత ప్రతినిధి :

నూతన సంవత్సరం-2025లో జిల్లా ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు ఆకాంక్షించారు. విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన కార్యాలయంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో అవనాపు విక్రమ్ భావన పాల్గొని కేక్ కట్ చేసి, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ మనం ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నప్పటికీ ఆరు నెలల క్రితమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ద్వారా నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ఆరునెలలుగా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కనులుగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్ని జిల్లాలలో పర్యటన చేస్తామని, అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించడం 2025 వ నూతన సంవత్సరంలో శుభపరిణామమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఉండడం, అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు దూరంగా జరగడం కాదని, నాయకుడు నిత్యంలో ప్రజల్లో ఉండాలని పవన్ కళ్యాణ్ సంకల్పించడం గొప్ప అంశమని అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పని చేయడం గొప్ప అవకాశమని, వీరమహిళలు, జనసైనికుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనందగా ఉందని అవనాపు విక్రమ్ అన్నారు. జిల్లాలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపిన డాక్టర్ అవనాపు భావన , ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా అంతా కలసి కట్టుగా పనిచేసి, రాష్ట్రాభివృద్ధిలో బాగస్వాములు కావాలని భావన కోరారు. కార్యక్రమంలో వీర మహిళలు, జనసైనికులు, అవనాపు అభిమానులు పాల్గొని భావన విక్రమ్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంజాయి సరఫరాచేస్తున్న ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్,

ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని సికింద్రాబాద్ మీదుగా మహారాష్ట్రకు రైలులో సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేయగా మరొకరు పరారీలో ఉన్నారని సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావీద్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జావీద్, రైల్వే పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఒడిశా(క్షటతిబరజీ)లోని గాజపాటి జిల్లా ఘుసాపాడ గ్రామానికి చెందిన సర్బన్ నాయక్ (29) ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తాడు. అదే గ్రామానికి చెందిన తఫాన్ బిషోయో (27)తో పాటు మానస్ ఒడిశాలో రూ.1.22 లక్షల విలువ చేసే 4.9 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. అక్కడినుంచి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు(ఐనీనిజీసీ ఇలూసగబబ బిసజీతిని)లో సరఫరా చేస్తుండగా మంళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బెర్తు కింద ఉన్న లగేజీలను పరిశీలించగా అందులో గంజాయి సరుకు ఉందని తెలుసుకున్న పోలీసులు ముందుగా సర్బన్ నాయక్, తఫాన్ బిషోయోలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను గమనించిన మానస్ అక్కడి నుంచి పారిపోయాడు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# 'మ్యాడ్' డైరెక్టర్‌తో..

రవితేజ ట్రెండ్‌ని బాగా ఫాలో అవుతారు. దాదాపు పాతికేళ్లుగా స్టార్‌స్టేటస్‌ని ఆయన ఎంజాయ్ చేస్తున్నారంటే కారణం అదే. రీసెంట్‌గా 'మ్యాడ్' దర్శకుడు కల్యాణ్ శంకర్ చెప్పిన కథను రవితేజ ఓకే చేశారట. ఈ కథ 'మ్యాడ్'ని మించి ఉంటుందని సమాచారం. దర్శకుడు కల్యాణ్ శంకర్ 'మ్యాడ్' సినిమాతో చేసిన సందడి అంతాఇంతా కాదు. ఆయన 'మ్యాడ్ స్కేర్' త్వరలో విడుదల కానుంది. ఆ హడావిడి ముగిశాక రవితేజ సినిమా వర్క్ మొదలవుతుందట. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' సినిమా చేస్తున్నారు. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై భాను భోగవరపు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో రానున్న 'మ్యాడ్ స్కేర్'ని కూడా సితార ఎంటైర్టైన్మెంట్సే నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు రవితేజ, కల్యాణ్‌శంకర్ కాంబినేషన్‌లో రూపొందనున్న సినిమాను కూడా సితార సంస్థే నిర్మించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.





# బాలీవుడ్‌ను వదిలేస్తా!

బాలీవుడ్ చిత్రాల్లో వ్యాపార ధోరణి మరింతగా పెరిగిపోయిందని, స్క్రిప్ట్ దశలోనే సినిమాను లాభాలకు అమ్ముకునే విషయం గురించి ఆలోచిస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్. దక్షిణాది చిత్రసీమలో సృజనాత్మకతకు, పని సంస్కృతికి పెద్దపీట వేస్తారని, బిజినెస్ మైండ్‌సెట్ తక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సౌత్ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యే ఆలోచన ఉందని ఆయన తెలిపారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 'ఇప్పుడున్న పరిస్థితుల్లో బాలీవుడ్‌లో ప్రయోగాత్మక చిత్రాలను తీయడం చాలా కష్టమైన పని. కథా చర్చల సమయంలోనే అది వర్కవుట్ కాదని అంటారు. అందుకే నేను దక్షిణాదికి వెళ్లామనుకుంటున్నా. అక్కడి ప్రజలు సినిమాను ఎంతగానో ప్రేమిస్తారు. 'మంజుమ్మల్ బాయ్స్' లాంటి సినిమాను బాలీవుడ్‌లో ఊహించడం చాలా కష్టం. అలాంటి సినిమాలు హిట్ అయితే హిందీలో రీమేక్‌కు మాత్రం ప్రయత్నిస్తారు. ఇక్కడంతా వ్యాపారమే' అని అనురాగ్‌కశ్యప్ విమర్శించారు. బాలీవుడ్ క్యాస్టింగ్ ఏజన్సీలు పరిశ్రమకు చాలా నష్టం కలిగిస్తున్నాయని, నటీనటులకు యాక్టింగ్ ట్రెయినింగ్ ఇప్పించే బదులు వారిని జిమ్‌లకు పంపించి బాడీ బిల్డింగ్ చేయిస్తున్నారని అనురాగ్‌కశ్యప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి.

# అషూ రెడ్డి అందాలు చూస్తే ఆహా అనాల్సిందే..



# ప్రేమ వీధుల్లో..ఓ వెన్నెల

బెల్లకొండ సాయిశ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్స్ ఆసక్తిని రేకెత్తించాయి. తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మొదలుపెట్టబోతున్నారు. ఈ నెల 3న బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా 'ఓ వెన్నెల..' అంటూ సాగే గీతాన్ని విడుదల చేస్తున్నారు. మంగళవారం పాట తాలూకు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. హుషారుగా సాగే ప్రేమ గీతంగా మెప్పిస్తుందని, నాయకానాయికల నృత్యాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. అతిథి శంకర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: హరి కె వేదాంతం, సంగీతం: శ్రీచరణ్ పాకాల, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల.



# ఈ ఏడాది ఇదే బెస్ట్ మూవీ.. అమరన్‌పై జాన్వీ కపూర్ రివ్యూ

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్ నటి సాయి పల్లవి ( ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.



# పుష్ప దెబ్బకు మీకు నిద్ర పట్టడంలేదు

రీసెంట్‌గా ఓ హిందీ ఛానల్ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బాలీవుడ్ నుంచి బోనీ కపూర్, సౌతిండియా నుంచి హీరో సిద్ధార్థ్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ పాల్గొన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ, బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్‌ల మధ్య జరిగిన సరదాగా సాగిన చర్చ వల్ల ప్రశాంతంగా సాగుతున్న ఈ చిట్‌చాట్ కాస్తా.. సౌత్ సినిమా వర్సెస్ బాలీవుడ్ అన్నట్టు తయారైంది. డిస్కషన్‌లో భాగంగా 'తెలుగు సినిమాలకు యూఎస్‌లో మంచి మార్కెట్ ఉంది. తమిళ సినిమాలకు సింగపూర్, మలేషియాల్లో మార్కెట్ ఉంది..' అన్నారు బోనీ కపూర్. ఇంతలో నాగవంశీ కలుగజేసుకొని 'వినడానికి హార్ష్‌గా ఉన్నా మీరొక్క విషయాన్ని ఒప్పుకొని తీరాలి. మీ బాలీవుడ్ వాళ్లు సినిమాలు చూసే తీరును మేం పూర్తిగా మార్చేశాం. మీరు బాంద్రా, జుహు దగ్గరే స్టక్ అయిపోయారు.

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

**తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం**

**2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం**

**అమరావతితో సినిమా రంగానికి మంచిరోజులు**

**మీడియా ఇష్టాగోష్టిలో సిఎం చంద్రబాబు**

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్ల ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం





చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది. అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను. అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను.' అని సీఎం చంద్రబాబు తెలిపారు.దీపం, నాలుగు వేలు పెన్షన్



పథకాలను అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వానికి కూడా లిమిటేషన్స్ ఉంటాయి కదా. నేను ప్రజలను అభినందిస్తున్నాను. వాళ్లు ఇచ్చే సహకారం నేను మరువను. వాళ్లకు జరిగే దానిపై సంతృప్తి ఉంది. భవిష్యత్‌పై ఆశ ఉంది. వాళ్ల హోప్స్‌కి మేము రీచ్ కావాలి.' అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు హైదరాబాద్ హబ్‌గా మారింది. తెదేపా ప్రభుత్వం కల్పించిన అవకాశాల కారణంగానే ఇదంతా సాధ్యమైంది. సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగింది. అమరావతి నిర్మాణం పూర్తయితే.. సినిమాలన్నీ ఇక ఏపీలోనే నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుంది' అని చంద్రబాబు తెలిపారు.

# ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

**ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు**

**మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు**

**పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు**











**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు



పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ













నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు.

బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఃూగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

గురువారం, 2 జనవరి 2025 పేజీలు : 8

## ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్



వార్త 8లో

## పక్కాగా శివరాత్రి

# జాతర ఏర్పాట్లు

**ఇక మొదలెట్టాలే**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మేళ్లచెర్వు శివాలయంలో వచ్చే శివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.



వార్త 2లో



## నిరుపేద వృద్ధులకు దుప్పట్ల పంపిణి

వార్త 8లో



## వినూత్నంగా ఆంగ్ల సంవత్సరాది భక్తితో వేడుకలు

వార్త 8లో

## 12 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

**చేర్యాల జనవరి 1 అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ మేడం ఆదేశాల మేరకు,చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సర వేడుకలు ఉన్నందున, మంగళవారం రాత్రి మెయిన్ రోడ్డు రహదారిపై చేర్యాల ఎస్ఐ పి. నీరేష్ , మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని చేర్యాల సిఐ ఎల్. శ్రీను అన్నారు. ఇందులో 12 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు సీఐ తెలిపారు.



# ఖైదీలతో ఉత్తమ్ ఆల్పాహారం

**మంచి ప్రవర్తన కల్గిన ఖైదీలకు బేయిల్ వచ్చేలా చూస్తాను**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



వార్త 2లో



## కార్పెంటర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఖమ్మం ఉప కార్మిక కమీషనర్

వార్త 8లో

# పక్కాగా శివరాత్రి జాతర ఏర్పాట్లు



## ఇక మొదలెట్టాలే

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మేళ్లచెర్వు శివాలయంలో వచ్చే శివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో శివాలయానికి రావటం, దేవుడు ఆశీసులు తీసుకోవడం అదృష్టంగా భావిస్తా అని ప్రజలందరికి ఆయురారోగ్యాలు కల్పించాలని సంతోషంగా జీవించాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే శివరాత్రి జాతర కి 5-6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా శానిటేషన్, త్రాగు నీటి వసతి, పార్కింగ్ లాంటివి భారీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. శివాలయం రాజగోపురం కొరకు 55 లక్షలు కేటాయించి పూర్తి చేశామని తెలిపారు. 1994 నుండి మేళ్లచెర్వు ప్రజలు అత్యంత ఆత్మీయత చూపుతూ 7 సార్లు ఎమ్మెల్యేగా, ఎంపిగా, మంత్రి గా చేసే అవకాశం కల్పించారని మీ అందరికి రుణ పడి ఉంటా అని మీరందరూ నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని అందుకే మీరు పిలవకపోయిన నూతన సంవత్సరం రోజు ఇక్కడికి వచ్చానని, ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఒక్క సంవత్సరంలోనే మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలో వందల కోట్లతో అభివృద్ధి చేసానని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించటమే నా జీవిత లక్ష్యం అని, అనేక కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు నిర్మించానని, పాత వాటికి మరమ్మతులు చేపించి రైతులకి సాగు నీరు అందిస్తునాన్ని తెలిపారు. కొత్త లిఫ్ట్ కొరకు భూసేకరణ కి మానవతకోణంలో రైతులు భూములు ఇవ్వాలని వారికి అత్యధిక ధర ప్రభుత్వం నుండి ఇపిస్తామని అన్నారు. గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పని చేయటం లేదని రైతులు మంత్రికి తెలపగా మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని ఇరిగేషన్ అధికారులని మంత్రి ఆదేశించారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ నూతన బిల్డింగ్ కొరకు 4.15 కోట్లు, ఇంటర్ కాలేజీ నూతన బిల్డింగ్ కొరకు 7.5 కోట్లు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కి 40 కోట్లు, వంద పడకల హాస్పిటల్ లో అదనపు గదులు, సి టి స్కాన్ ఏర్పాటు చేశామని ప్రజలకి ఎక్కడ ఇబ్బంది లేకుండా విద్య, వైద్యం, విద్యుత్, సాగు త్రాగు నీరు అందిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ జ్యోతి,దేవాలయం చైర్మన్ శంబీరెడ్డి, ఈ ఓ కొండారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలతో ఉత్తమ్ ఆల్పాహారం

## మంచి ప్రవర్తన కల్గిన ఖైదీలకు బేయిల్ వచ్చేలా చూస్తాను

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

జైలు లో ఖైదీల వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు నూతన సంవత్సరం రోజున రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎ స్పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి హుజూర్ నగర్ సబ్ జైలుని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ప్రవర్తన కల్గిన ఖైదీలకు మానవతా దృక్పధం తో బేయిల్ వచ్చే విధంగా చూడాలని జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ కి సూచించారు. ఖైదీలతో మంత్రి మాట్లాడుతూ జైలు లో ఏమైనా సమస్యలు ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని అడగగా అంత మంచిగానే ఉందని వారు మంత్రి కి చెప్పారు. తదుపరి ఖైదీ లతో కలిసి మంత్రి ఆల్పాహారం సేవించారు. ఖైదీల వంట గది లో ఉన్న పప్పు, బియ్యం, ఆయిల్ లాంటి సామాగ్రి పరిశీలించి నాణ్యత బాగున్నాయని జైలు సిబ్బంది ని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్ పి నాగేశ్వరావు, డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి, జైలు సూపరి టిడెంట్ మంగ్త నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి సీతక్క కు శుభాకాంక్షలు .



**మంగపేట, అక్షిత న్యూస్:**

ములుగు జిల్లా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ భివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశ సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ (సీతక్క )ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సరం మరియు సంక్రాంతిశుభాకాంక్షలు తెలుపుతూ ముదుముందు మరి ఎన్నో పదవులను చేయాలని కోరుకుంటున్నా మంగపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, మరియు యూత్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కబ్బాక లక్ష్మణ్ , హైదరాబాద్ ప్రజా భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు : ఈదులకంటి రవీందర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

భారత మాజీ ప్రధాని, దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు ఆమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఒక ఆర్థికవేత్తగా, అధ్యాపకునిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమేశ్వర ఆలయ చైర్మన్ తిరుమల కృష్ణమాచార్యులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, గబ్బెట బాబు, ఐ రెడ్డి ఎల్లారెడ్డి, ఇల్లందులభగవాన్ పాల్గొన్నారు.



# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేతావత్ శ్రీధర్ జన్మదిన వేడుకలు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని విద్య నగర్ తండాలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విరాభిమాని, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నేతవత్ శ్రీధర్ జన్మదినం సందర్భంగా బుధవారం వారి స్వగృహంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, దేదావత్ ఉపేందర్, కోలా సంపత్, ఎండీ యూసఫ్, గట్టు ప్రవీణ్, నేతవత్ రాజేష్, ప్రవీణ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



# నయా జోష్





## ప్రెస్ క్లబ్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈరోజు సాయంత్రం నల్గొండ పట్టణంలోని సంజయ్ గాంధీ నగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పులిమామిడి మహేంద్ర రెడ్డి, గాదే రమేష్, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు గుండగోని జయశంకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జర్నలిస్టులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాలు విషయంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందే విధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. నల్గొండ పట్టణంలోని ఐకాన్ హాస్పటల్ సౌజన్యంతో ప్రతి జర్నలిస్టు కుటుంబానికి హెల్త్ కార్డు త్వరలోనే అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపెల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, సర్వాది జానయ్య, ప్రెస్ క్లబ్ సభ్యులు రవిశంకర్, యాదగిరి, కత్తుల హరి, వెంకట మధు, సతీష్, రాంప్రసాద్, ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ విజయ్ తదితరులు ఫాల్గున్నారు.

## శ్రీకొమురవెల్లి మల్లన్న దేవాలయ ఈవోగా రామాంజనేయులు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి దేవాలయం లో గతంలో పనిచేసిన ఈవోగా విధులు నిర్వహించినటువంటి బాలాజీ శర్మ రిటైర్మెంట్ కావడంతో అతని స్థానంలో ఇంచార్జ్ ఈవో నియామకం. నూతన ఈవో గా బాధ్యతలు స్వీకరించినరామాంజనేయులు, ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్సు శ్రీరాములు, సురేందర్,మరియు శ్రీనివాస్,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకొమురవెల్లి మల్లన్న దేవాలయ ఈవోగా రామాంజనేయులు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి దేవాలయం లో గతంలో పనిచేసిన ఈవోగా విధులు నిర్వహించినటువంటి బాలాజీ శర్మ రిటైర్మెంట్ కావడంతో అతని స్థానంలో ఇంచార్జ్ ఈవో నియామకం. నూతన ఈవో గా బాధ్యతలు స్వీకరించినరామాంజనేయులు, ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్సు శ్రీరాములు, సురేందర్,మరియు శ్రీనివాస్,ఆలయ అధికారులు ఉన్నారు.

## ఐఏఎస్ సరే.. ఐపిఎస్ ఎప్పుడు?

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కు ఐఎఎస్ అధికారిని సబ్ కలెక్టర్ గా నియమించిన రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సబ్ డివిజన్ కు ఐపిఎస్ అధికారిని డిఎస్పీ స్థానంలో ఎఎస్పి(అదనపు పోలీసు సూపరింటెండెంట్)గాఎప్పుడు నియమిస్తారని ప్రజలు చర్చించుకుంటుండ్రు. రాష్ట్రంలోని సుమారు 11 పోలీసు సబ్ డివిజన్లకు జూనియర్ ఐపిఎస్ అధికారులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎఎస్పిలుగా నియమించింది. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ రెవిన్యూ డివిజన్ లోని పోలీసు సబ్ డివిజన్ కు ఐపిఎస్ అధికారిని ఎఎస్పిగా నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 9 రెవిన్యూ డివిజన్ కార్యాలయాలలో 6 రెవిన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్లుగా ఐఎఎస్ అధికారులను నియమించిన ప్రభుత్వం కొన్ని దివిజన్లకు ఐపీఎస్ అధికారులను ఎఎస్పీలుగా డిసెంబర్ 30న నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం మిర్యాలగూడ డివిజన్ ను విస్మరించిందని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 31 జిల్లాల ఏర్పాటు సమయంలో మిర్యాలగూడ జిల్లా అవుతుందని ప్రజలు అనుకున్నారు. అప్పటి ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపక పోవడంతో అన్ని అర్హతలున్న మిర్యాలగూడ జిల్లా కాకుండా పోయింది. దీంతో మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని స్వచ్ఛంద సంస్థలు, కొన్ని రాజకీయ పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. సెప్టెంబర్ 5, 2024న సబ్ కలెక్టర్ నియామకం కావడంతో మిర్యాలగూడ జిల్లా అవుతుందన్న ఆశలు చిగురించాయి. మిర్యాలగూడ ఉప జిల్లాగా మారిందన్న తృప్తి ప్రజలకు కల్గిందని, ఐపిఎస్ అధికారి కూడ ఎఎస్పిగా నియమితులయితే పూర్తి కెస్థాయిలో ఉప జిల్లా అయ్యిందని ప్రజలు భావించే వారు. ఇటీవలి కొన్ని జిల్లా, డివిజన్లకు ఎఎస్పిలను నియమించి పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా, అన్ని విధాలా అనుకూలంగా ఉండే మిర్యాలగూడకు ఎఎస్పిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



# 2025 నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేసి సన్మాన కార్యక్రమం లో...! ప్రత్యేక పూజలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ప్రముఖ దేవస్థానం సిద్దులగుట్ట వద్ద నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక పూజల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం బచ్చన్నపేట మండల కేంద్రంలో కల్వరి చర్చి పాస్టర్ సత్య ప్రభు... ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జరిగిన ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బచ్చన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఈ సంవత్సరం ప్రజలంతా సుఖసంతోషాలతో.... ఆనందంగా గడపాలని.... ఆ దేవుల కృప ప్రజల పై ఉండాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఈ సంవత్సరం రానున్నాయని అన్నారు. గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీల... పథకాలు అమలు చేసిందని అన్నారు. అనంతరం పాస్టర్ సత్య ప్రభు, సిరిపాటి రాందాసులు.. అందరిని శాలువల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ , నాయకులు జిల్లా సందీప్, నీల రమేష్, అఖిల్ మాల, రామదాస్, కరుణాకర్ రెడ్డి, నరేష్, చెవుల రాజేష్, సమ్మేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.





# పార్టీ కార్యాలయంలో బోరు నిర్మాణ పనులు ప్రారంభించిన బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణలో బోర్ బావి వేపియడం జరిగింది ఈ పనులను పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగా ఫుల్ బోర్ పడిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, ఆశ్రఫ్ పాషా గురునాథము తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన చర్చి పండగ

**దేవాలయంలో కొవ్వొత్తులు సమర్పిస్తున్న భక్తులు**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

యేసు నామకరణ దేవాలయ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెం లోని చర్చిలోయేసు నామకరణ దేవాలయంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా సమర్పించే కొవ్వొత్తుల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాండ్ వాయిద్యాలతో భక్తులందరూ ప్రార్థన మందిరానికి చేరుకున్నారు. దేవాలయంలో ప్రతి ఒక్కరు కొవ్వొత్తులు వెలిగించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యేసు నామకరణ కళావేదిక నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



# ప్రమాదాలు నివారించాలి

**ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్.శ్రీనివాస్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్.శ్రీనివాస్ కోరారు బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని కోరారు. సురక్షితంగా వాహనాలు నడిపేందుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. స్థానిక డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జనవరి నెలాఖరు వరకు జరిగే మాసోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించవలసిన నియమ, నిబంధనల గురించి వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ భారతిబాయి డ్రైవర్లకు ఏకాగ్రతతో బస్సు నడపాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

**ఆత్మకూరు ఎస్.. అక్షిత న్యూస్**

ఆర్టీసీ బస్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పాతర్లపహాడ్ స్టేజి వద్ద బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొంత బిక్షమమ్మ 55. నూతన సంవత్సరం సందర్భంగా పాతర్లపహాడ్ స్టేజ్ వద్ద ఉన్న చర్చికి ఆటోలో వచ్చింది. ఆటో దిగి చర్చి వైపు వెళ్తున్న క్రమంలో సూర్యాపేట నుండి నుతనకల్ మీదుగా మహబూబ్ బాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సు వెనక నుండి వృద్ధురాలి ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో కొంతం బుచ్చమ్మ కిందపడి తీవ్ర గాయాలైనాయి. చుట్టుపక్కల వారు వెంటనే స్పందించి అంబులెన్స్ లో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడు పురుషోత్తం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# నాణ్యమైన వస్తువులను అమ్మి వినియోగదారుల మన్ననలు పొందాలి

**ఘనంగా వీరాంజనేయ ట్రేడర్స్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాపు ప్రారంభోత్సవం**

**ప్రారంభించిన మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట రూరల్ అక్షిత న్యూస్**

నాణ్యమైన కంపెనీ మందులు రైతులకు అమ్మి వారి మన్ననలు పొందాలని సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక జనగాం క్రాస్ రోడ్ గాంధీనగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వీరాంజనేయ ట్రేడర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించి అభివృద్ధి చెందాలని వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు యూరియా డిఏపి బస్తాలు నాణ్యమైనవి అతి తక్కువ ధరకు అమ్మి రైతుల మన్ననలు పొందాలని తెలియజేశారు షాపు నిర్వాహకుని



అభినందించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు ధరావత్ సురేష్, 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు షేక్ రఫీ, వార్డు ఉపాధ్యక్షులు బి. జానీ నాయక్, శైలేంద్ర చారి, వేణు గౌడ్, బాలెంల ఉప్పలయ్య, వెంకన్న, జక్కలి సైదులు, కనకయ్య, నరసింహ కే. శ్రీనివాస్, లింగ నాయక్, రవి, రాము సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభ

## తులేకలాన్ లో ఇరుముడి పూజ

## ఇరుముడితో శబరిమలకు స్వాముల పయనం

## ప్రత్యేక పూజలు చేసిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**





ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ , ఇరుముడి పూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ధన్ రాజు గురుస్వామి , జనార్దన్ గౌడ్ గురుస్వాములు ఆద్వర్యంలో జరిగిన ఈ అయ్యప్ప మహా పడిపూజకు ముఖ్యఅతిధులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు గురుస్వాముల మంత్రోచ్చారణ మధ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి, వినాయకుడు, మణి కంఠ స్వాముల విగ్రహాలను అందంగా అలంకరించారు. 18మెట్లను పూలతో తీర్చిదిద్దారు. అయ్యప్పస్వాముల భక్తి గీతాలాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం కనబడింది. పలు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తు వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. సత్తు రాంచంద్రారెడ్డి , మమత దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఇరుముడులు దరించిన స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు , మండల %దీ=వా% అధ్యక్షులు బుగ్గరాములు , మాజీ సర్పంచ్ లు బీరప్ప , యాదగిరి , సింగల్ విండో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఉపసర్పంచ్ రాజిరెడ్డి , వీరయ్య , వెంకటేష్ , జనార్దన్ రెడ్డి , గజ్జ గిరి , రమేశ్ , నగేష్ , పాండు , శ్రీశైలం , జానకిరాం , కృష్ణమోహన్ రెడ్డి , జంగారెడ్డి , జగన్ , శ్రీకాంత్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యలమంచి ఉదయ్ కిరణ్ ..










**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్, యలమంచి టీమ్ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. అనంతరం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ లను వారి వారి నివాసాలలో కలసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. మియాపూర్ డివిజన్ లో నూతన సంవత్సరసంధర్బంగా తన యలమంచి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని, ఆ భగవంతుణ్ణి ఆశీస్సులతో అందరూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.రఘునాథ్ యాదవ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాకేష్ చౌదరి, తాంద్ర రాంచందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణ, విజయ్, వినోద్, కామినేని శ్రీనివాస్, నాని, శివ, సింహాచలం, గురువులు, సుబ్బరాయుడు, చిరంజీవి, బాల మురళీ, బాలు, రాజేష్, సుబ్బయ్య, శేషు, సాంబయ్య, శ్రీ రాములు, విజయ సుబ్బారెడ్డి, డి. రమణ,నాగరాజు,నాయుడు, సుబ్బారెడ్డి,శ్రీకాంత్,పవన్, వంశీ, ప్రవీణ్, చారీ, సాయి,నవీన్, శేఖర్, వినోద్, శ్రీకాంత్ చౌదరి, కృష్ణా రెడ్డి, వరుణ్, శ్రేయాస్,వెంకట్రావు, కె.ఎల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి రుచులను అందించేందుకు సిద్ధమైన పల్లె విందు హొటల్

## పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## పల్లె విందు హొటల్ ను ప్రారంభించిన జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

తెలంగాణ మన ఇంటి రుచులను ప్రజలకు అందించేందుకు పల్లె విందు హొటల్ ను నూతనంగా ప్రారంభించడం అభినందనీయమనిజిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె విందు మా ఇంటి రుచులు హొటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రం దిన దినాభివృద్ధి చెందుతుండడంతో ఎలాంటి వ్యాపారమైనా నిర్వహించేందుకు అనువుగా ఉందన్నారు. మహనగరాలు సైతం అందించలేని ఆహార పదార్థాలు, ప్రత్యేక రుచులను సూర్యాపేటలో



అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రులు, జనావాసాల నడుమ చక్కటి వాతావరణంలో ఏర్పాటు చేసిన పల్లె విందు హొటల్ ను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు చిప్పలపల్లి భవాని నాగార్జున మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలతో ఇంటి రుచులను అందించేందుకు పల్లె విందు హొటల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. టీ, టిఫిన్ మొదలు చక్కని బిర్యాని వరకు అన్ని రకాల ఆహార పదార్థాలను సామాన్యులకు సైతం అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పల్లె విందు రుచిని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఆస్వాదించి ఆదరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 1104 ట్రాన్స్కో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాయకులు చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, శేఖర్, మీలా వంశీ, ఫణి, శ్రీనివాస్, నిర్వాహకులు నవీన్, వనపర్తి సురేష్ వెంకటనారాయణ, సోమయ్య, తొట్ల వెంకన్న ఉన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే ఎం. ఆర్. ఆర్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కారించి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశివుడు గౌడ్ . ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మండల్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మంచాల మండల్ కో-ఆప్షన్ మెంబెర్ వాజీద్ భాయ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్రర్, ఉప-అధ్యక్షులు భాస్కర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, నిశాంత్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారులు ఉద్యోగులకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

2025 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ ఖమ్మం డిపో అధికారులు ఉద్యోగులకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతలు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం డిపో ఆవరణలో డిపో మేనేజర్ పి దినేష్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య అసిస్టెంట్ మేనేజర్ (మెయింటినెన్స్) ప్రవీణ్ కుమార్ డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి డిపో క్లర్కు (ఆదాయం) శ్రీనివాసరావు లకు రాష్ట్ర రీజియన్ డిపో కమిటీల నాయకులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కేంద్రం రూపొందించిన 2025 నూతన సంవత్సరం డైరీ పాకెట్ కేలండర్లను అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆర్టీసీ అధికారులు నూతన సంవత్సరంలో సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి కోసం అందరం కలిసి కృషి చేద్దామని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రీజియన్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు మాధవరావు కార్యదర్శి పిట్టల సుధాకర్ డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పగిళ్లపల్లి నరసింహారావు గుగ్గిళ్ళ రోశయ్య గ్యారేజ్ సెక్రటరీ ఎన్.వీరాచారి నాయకులు గడ్డం వెంకటయ్య బుడిగం శ్రీను వీ.రమేష్ ఆర్కే నాయుడు మిర్యాల వెంకటేశ్వర్లు దండా కృష్ణమూర్తి రంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు




ఖమ్మం /అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ కమిటీ మండల అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి అధ్యక్షతన న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. 2025 లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎటుకూరి రామారావు మైస శంకర్ కైలాసపు వెంకటేశ్వర్లు ఎలగందుల ఎంకన్న రేపాకుల సైదులు షేక్ అబ్దుల్ కట్టెకోల కృష్ణ మోర మల్లయ్య గునగంటి రామ్మూర్తి షేక్ ఖాసిం సాహెబ్ బక్కయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతలపై అవగాహన పెంచుకోవాలి

## ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలి

## సాయికృష్ణ జిల్లా రవాణా శాఖ అధికారి

ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో

దేశ వ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే "జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై -2025" అవగాహన పెంచుకొని, ప్రమాదాలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ కోరారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ ఉద్యోగులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ప్రమాద తీవ్రత తగ్గించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో, యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల యాదగిరిగుట్ట కొండపైన ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగకుండా ప్రమాద తీవ్రతను తగ్గించిన యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ నరసింహ ను అభినందించి శాలువాతో సత్కరించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరుగకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది తో కలిసి





"జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025" స్టిక్కర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లు, కండక్టర్లు మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

పెన్ పహాడ్ అక్షిత న్యూస్

మండలంలోని అనాజిపురం గ్రామంలో అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములు 41 రోజు దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై కి వెళుతున్న సందర్భంలో ఇరుముడి మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి మిత్ర బృందం 32 మంది స్వాముల అయ్యప్ప ఇరుముడి ఉత్సవ కార్యక్రమానికి హాజరైన పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ భక్తి భావము కలిగి అయ్యప్ప స్వామి మాల ధారణ సేసి దీక్ష పూర్తి చేయడం చాలా పుణ్యఫలమని అయ్యప్ప స్వామి కరుణ కటాక్ష గ్రామ ప్రజల అందరి పై ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ



శ్రీనివాస్, మట్టయ్య, మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ నాయక్, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేదికలు

ఆత్మకూరు ఎస్.. అక్షిత న్యూస్

నూతన సంవత్సరం సందర్భంగా మండలం లోని ఆలయాల్లో బుధవారం పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి గత ఏడాది కి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ లు కట్ చేసి విందులు చేసుకున్నారు. నెమ్మికల్, పాతర్లపహాడ్ స్టేజి వద్ద చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాతర్ల పహాడ్ స్టేజి వద్ద చర్చిలో రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత భూపతి రాములు చే కేక్ కట్ చేయించారు. కార్యక్రమాల్లో ఫాస్టర్ గుంటూరు శంతయ్య, నటేశ్, మల్లేష్ కృష్ణ, సుందర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కోరేగావ్ 206వ విజయవత్సవ కార్యక్రమం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం అంబేద్కర్ జడ్పీ సెంటర్లో మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన భీమా కోరేగావ్ 206వ విజయవత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ వరద నరసింహారావు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ దామల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ 1818 మహారాష్ట్రలో మహార్ సైన్యం అయిన 500 మంది నాటి పీశ్వా సైన్యంపై యుద్ధం చేసి ఆ సైన్యాన్ని చిత్తుచిత్తుగా ఓడించి చత్రపతి శివాజీకి ఆనవాలుగా పంపిన చరిత్ర మహార్ సైన్యాలకు ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో భీమా కోరేగావ్ విజయోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జనవరి ఒకటవ తారీఖున ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు . లింగాల రవికుమార్ మాట్లాడుతూ మహార్ సైన్యం అంటే యుద్ధ వీరులని మాలలు అంటేనే ఏ బాధ్యతలో అయిన ప్రాణాలను లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ఆత్మగౌరవంతో పనిచేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆనాడు పీస్వా సైన్యం చేసిన




అక్రమ యుద్ధాలను మహార్లు ఎదుర్కొని సవాలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి శ్రీనివాస్ పాలపాటి మిన్ను కామా ప్రభాకర్ ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు దామల్ల వెంకటేశ్వర్లు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ తలారి రాధాకృష్ణ కర్నే రాములు గాదరి బాబు కరాటే వేణు ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న నల్లపు రమేష్ చింతపల్లి వెంకటేశ్వర్లు దార సంజీవరావు దామల్ల అశోక్ మున్నే భాయ్ లతోపాటు జిల్లా నాయకులు అందరూ పాల్గొని మహార్ సైన్యానికి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా భీమాకోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలు

## - పాల్గొన్న దళిత సంఘాల నాయకులు

అక్షిత ప్రతినిధి ఆర్మూర్:

ఆర్మూర్, మాలల హక్కుల కోసం నిరంతరం భీమా కోరేగావ్ మహార్ యుద్ధ వీరుల స్ఫూర్తితో పోరాడుదామని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కో-చైర్మన్ అంగరి ప్రదీప్ పిలుపునిచ్చారు. బుధవారం ఆర్మూర్ మండల కేంద్రంలో బీమా కోరేగావ్ 207వ శౌర్య దివస్‌ని పురస్కరించుకుని మాల సంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘం, దళిత ఐక్య సంఘటన, యశోబుద్ధ ఫౌండేషన్, వివిధ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భీమాకోరేగావ్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్‌లో వివిధ దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం భీమా కోరేగావ్‌లో 1818 జనవరి 1న జరిగిన యుద్ధంలో వీరమరణం పొంది అమరులైన మహర్ సైనికుల అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. యశో బుద్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుద్ధ వందన చేసి నూతన సంవత్సర కలమణిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఆర్గుల్ సురేష్, డి లింగన్నమాల, కొంతం మురళీ, మార్ల ప్రభాకర్ , పింజ భూమేశ్వర్ లు మాట్లాడుతూ బ్రాహ్మణ పీష్వాలపై మహర్ రెజిమెంట్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమాకోరేగావ్ శౌర్య దివాస్ అని 500మంది మహార్ వీరులు, 28వేల మంది పీష్వా బ్రాహ్మణ సైన్యంతో మహారాష్ట్ర కోరేగావ్‌లో భీమా నది వద్ద భీకర యుద్ధం చేసి విజయం సాధంచారని వివరించారు. మహర్ వీరుల స్ఫూర్తితో మనువాదనికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు అనంతరం సామాజిక సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ సాధించిన రిటైర్డ్ టీచర్ మాదరి రాజన్న ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మట్టా అమృత్ రావు, అబ్దుల్ హుస్సేన్, జిన్నా జనార్దన్, వికాస్ పవర్, కొంతం పూర్ణ, అంబులెన్స్ రాజు, టీం నాయకులు, బుద్దిస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# షాలెం ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర వేడుకలు



చేర్యాల జనవరి 1 అక్షిత ప్రతినిధి:

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా చేర్యాల పట్టణంలోని షాలేం ప్రార్థన మందిరం లో బుధవారం ఘనంగా నూతన సంవత్సర ప్రార్థనలు మరియు పాటలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సంఘ సేవకులు బ్రదర్ అందె విజయ్ కుమార్ దంపతులు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ శామ్యూల్, కుమార్, ప్రభాకర్, జాన్ వెస్లీ, జోసెఫ్ హనోక్ లు పాల్గొన్నారు.

# సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి - మాజీ ఎంపీ నామ

## నామ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం /అక్షిత బ్యూరో :

నామ సేవా సమితి ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభపక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం నాడు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నందు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. నామ సేవా సమితి ఆద్వర్యం లో జరిగే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు సామాజిక సేవలో ముందు ఉండి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సభ్యులకు సూచించారు. సమితి సభ్యుల నిబద్ధతతో సమాజానికి మరింత సేవ అందించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా సేవకు అంకితభావంతో పని చేస్తూ నూతన సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో నామ సేవా సమితి అధ్యక్షుడు పాల్వంచ రాజేష్ రేగళ్ల కృష్ణప్రసాద్ పగడాల రవి దేవభక్తుని నవీన్ మంకెన అజయ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వృద్ధులకు దుప్పట్ల పంపిణి

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో మండలి ఛైర్మెన్ సంపత్, రాష్ట్ర ఛైర్మెన్ బుర్ర రమేష్ ఆదేశాను సారం శాలిగౌరారం మండలం నూలగడ్డ కొత్తపల్లి గ్రామం లో నిరుపేద వృద్దుల కు దుప్పట్లు, చీరలు, స్నాక్స్ పంపిణి చేశారు. దాతల సహకారం తో జాతీయ మానవ హక్కుల మండలి ఉమ్మడి జిల్లా కన్వీనర్ వీపూరి పరాంకుశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్టగూరి సురేందర్ రెడ్డిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సిరుపంగి పరమేష్, ఓగోటి యాదయ్య, సిరుపంగి సత్యం, తిరుమలేష్, అనిల్, గుడపురి దావీదు, యాదయ్య, తిరుపత్తయ్య పాల్గొన్నారు.

## వినూత్నంగా ఆంగ్ల సంవత్సరాది భక్తితో వేడుకలు

**చేర్యాల జనవరి 1 అక్షిత ప్రతినిధి:**

కేవలం కాలెండర్ లో పేజీ మారి మరో నెల రావడం కొత్త మార్పు ఏమి కాదని, ప్రకృతి అంతా పులకించి మనిషి. లో..మనసులో కొంగొత్త భావనలతో వచ్చేదే కొత్త సంవత్సరం అని, అందుకే కొత్త నెల ను ఆహ్వానిస్తూ సాంప్రదాయ భక్తి నీ మేళవించి, బుధవారం నూతన సంవత్సరం ను చేర్యాల పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు ఒకరికి ఒకరు జై శ్రీరామ్ . జై శ్రీకృష్ణా .. జై శ్రీమన్నారాయణ .అంటూ పలకరించుకొని నూతన ఒరవడి కి నాంది పలికారు. రాజు స్వామీ ఆధ్వర్యం లొసుమారు 150 మంది భక్తులు స్వామీ దర్శనం లో పాల్గొని పూజలు నిర్వహించి భజన సంకీర్తన ల తో 2025 నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు స్వామి మాట్లాడుతూ ఒకరినొకరు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలపడం తప్పు కాదు అని, కానీ న్యూ ఇయర్ పేరిట సంబరాలు విలాసాలు మన ఆచారం కాదని రాజు స్వామీ తెలిపారు.

## కార్పెంటర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఖమ్మం ఉప కార్మీక కమీషనర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం స్తంభాని నగర్ మినీ ఫంక్షన్ హాల్ నూతన సంవత్సర శుభాకాంక్షలతో కార్పెంటర్స్ అసోసియేషన్ 2025 వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఉప కార్మీక కమీషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు వచ్చిన ఇచ్చిన పనిని నిబద్దతో నిజాయితీగా అనుకున్న సమయానికి కస్టమర్లకు అందించి వారి మనలను పొందాలని అలాగే కార్పెంటర్స్ పనిచేసే ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. లేబర్ కార్డు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వం మనకు కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేబర్ కార్డు ను సక్రమమార్గంలో తీసుకోవాలని దళారులు ద్వారా తీసుకుని మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మాచారి ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజు కుమార్ కోశాధికారి తాటికొండ రవీంద్ర చారి మరియు గౌరవాధ్యక్షులు గౌరవ సలహాదారులు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతి నిధి :**

హుజూర్ నగర్ పట్టణంలోని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాతలైన ప్రైవేట్ టీచర్ల లో కొంతమంది చాలా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని కావున అర్హులైన ప్రైవేట్ టీచర్లకు స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని మరియు స్థలం లేని వారికి పనిగిరి రామస్వామి గుట్ట వద్ద ఉన్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే పథకాలలో 10 శాతం ప్రైవేట్ టీచర్లకు కల్పించాలని కోరేమన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ,నియోజకవర్గ అధ్యక్షులు చికాకోళ్ల శ్రీనివాసచారి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 2025 నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కొండబాల కోటేశ్వరరావు బాణోత్ చంద్రావతి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పాల్గొన్నారు. 2025 నూతన సంవత్సరం వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులు కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో ప్రజా పాలనపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో నూతన సంవత్సరంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ మాజీ ఖమ్మం మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ జిల్లా నాయకులు ఉద్యమకారులు ఉప్పుల వెంకటరమణ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ జిల్లా నాయకులు కట్టా అజయ్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ పెంట్యాల పుల్లయ్య కనుమూరి వెంకటేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య వాచపల్లి లక్ష్మారెడ్డి బాణాల వెంకటేశ్వర్లు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పాలెపు రామారావు ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు పగడాల నరేందర్ లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్ బురాన్ ఆసిఫ్ పాషా నెమలికొండ వంశీ రాజేష్ గొట్టముక్కల శ్రీను పార్టీ నాయకులు ముత్యాల అప్పారావు సద్దాం షేక్ మద్దెల విజయ్ యూత్ నాయకులు బలుసు మురళీ కృష్ణ షారుక్ తదితర జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి నర్సిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

ఉమ్మడి నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ అనారోగ్యంతో మరణించారు. బుధవారం మాడుగులపల్లి మండలం చర్లగూడెం తన నివాసం లో జరిగిన చిన్న కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి,నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులుర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,పోకల రాజు, పాలుట్ల బాబయ్య, కందుల లక్ష్మయ్య,కందిమల్ల నరేందర్ రెడ్డి, గాదె వివేక్ రెడ్డి, వెంకటచారి, చింతకాయల సైదులు,భోనగిరి దేవేందర్, పూర్ణయ్య, ఎర్రమాద శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

